# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 440 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.16.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 15**

కాకినాడలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు పరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఏపీ అభివృద్ధి, సంక్షేమం సమంగా ముందుకు సాగుతుందని పవన్ అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. నేటి నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభిస్తున్నామని చెప్పారు.


## ఇవాళ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు మంత్రి నారా లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 15**

ఆవకాయ పట్టాలన్న.. అంతరిక్షంలోకి వెళ్లాలన్న..మహిళలే. మహిళలకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ ది.. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత చంద్రబాబుది. అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించిన ఘనత చంద్రబాబుది.. అనేక ప్రభుత్వ పథకాలు స్త్రీల పేరుతోనే అమలు చేస్తున్నాం. మహిళలకు అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారు.. మా ఇంట్లో కూడా మహిళలు వ్యాపారంలో రాణిస్తున్నారు. మా అమ్మ భువనేశ్వరి,భార్య బ్రాహ్మణి వ్యాపారంలో రాణిస్తున్నారు.. మహిళలను కించపరిచే వ్యాఖ్యలను అందరూ ఖండించాలి. సినిమాలో వెబ్ సిరీస్ లో మహిళలపై అసభ్య వ్యాఖ్యలు ఉండకూడదు మహిళలపై అసభ్య వ్యాఖ్యలు అరికట్టేలా ప్రత్యేక చట్టం తేవాలి మంత్రి నారా లోకేష్

## నేటి నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 15**

విజయవాడఆగస్టు 15 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,శుక్రవారం నాడు విజయవాడలో లాంచనంగా ప్రారంభిం చారు.కాగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, బీజేపీ నేత మాధవ్ బస్సులో మహిళల తో కలిసి ప్రయాణించారు. దీంతో 2.62 కోట్ల మంది మహిళలు ఈపథకం ద్వారా లబ్ధి పొందనున్నా రు. ట్రాన్స్‌జెండర్స్‌కు సైతం బస్సు ప్రయాణం ఉచితం. ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ఉచిత ప్రయాణ పథకం అమలు స్పష్టంగా కనిపించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు ప్రారంభించారు. ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో మహిళ ప్రయాణికుల రద్దీ ఎక్కువ ఉంటే పురుష ప్రయాణికులకు కష్టాలు ఈ పథకం వర్తించే బస్సులను సులభంగా గుర్తించేందుకు వాటిపై ప్రత్యేక స్టిక్కర్లు అంటిస్తున్నారు. దీంతో మహిళా ప్రయాణికులు గందరగోళానికి లోనవకుండా చూసుకుంటున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సులు ఆకుపచ్చరంగులో ఉండటంతో ఈజీగానే గుర్తుపట్టవచ్చు. అయితే ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఒకేలా ఉండటం వల్ల మహిళలు గందరగోళం అయ్యే చాన్స్ ఉంది. ఇందులో కేవలం ఎక్స్‌ప్రెస్ బస్సులకే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంది. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్ బస్సుల్లో మాత్రం సాధారణ టిక్కెట్ తీసుకోవాలి. ఈ గందర గోళం లేకుండా చేసేందుకు.. స్త్రీశక్తి పథకం వర్తించే బస్సులపై ఇప్పటికే కొన్ని చోట్ల ప్రత్యేక గుర్తింపు స్టిక్కర్లు అంటించారు. స్త్రీశక్తి పథకం కింద ఐదు రకాల బస్సుల్లో మహిళల కు ఉచిత జీరో టిక్కెట్లు ఇస్తారు. అయితే.. ఇప్పటికే విద్యార్థినులు స్టూడెంట్ పాస్‌లు, మహిళా ఉద్యోగులు నెలవారీ లేదా సీజనల్ పాస్‌లు పొందిన వారు తమ పాస్ గడువు ఉన్నంతకాలం ఈ టిక్కెట్లు పొందలేరు. పాస్ గడువు పూర్తయ్యాక మాత్రమే జీరో ఫేర్ టిక్కెట్లు జారీ చేస్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు అను మతి ఉంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ సౌకర్యం అందుబాటు లో ఉంటుంది. ఉచిత ప్రయాణానికి ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు ఇలా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది.

## ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవం సంబరాలు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు కిషన్ జాతీయ జెండా ఆవిష్కరణ చేయగా గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్‌సెక్రటరీ జానీ జాయింట్ సెక్రెటరీ కత్రం గిరి మరియు సంఘం సభ్యులు నామాల నర్సింహా రావు, ముద్ది శెట్టి రామ్మూర్తి,అక్కినపల్లి శ్రీకాంత్ పింటూ ఆకులు సైదులు వెంపటి వెంకటేశ్వలు ఇమ్మడి స్వామిగోవింద్ భద్రం చిట్టి బాబు Skkajaవెంకట రమణ,గాంధీ గారి చిత్ర పటానికి పూల మాల వేసి కొబ్బరి కాయలు కొట్టి గణం గా జండా ఆవిష్కరణ చేయటం జరిగినది

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రానున్న సీఎం?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు శుభవార్త అందించనుంది. ఈ నెలలోనే కొన్ని ఇళ్లను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. శ్రావణ మాసం ఈ నెల 22తో ముగుస్తుండటంతో.. అంతకు ముందే గృహ ప్రవేశాలు చేయించాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు సమాచారం. సహజంగా భాద్రపద మాసాన్ని శుభకార్యాలకు శూన్యమాసంగా పరిగణిస్తారు కాబట్టి.. శ్రావణ మాసంలోనే ఈ కార్యక్రమాలను పూర్తి చేయాలని చూస్తున్నారు. ఈ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట సెగ్మెంట్ పరిధిలోని చంద్రుగొండ మండలంలో ఇప్పటికే సుమారు 50 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. వీటిని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాణ పనులలో పారదర్శకత కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందిరమ్మ పథకం కోసం ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ప్రతి ఇంటి నిర్మాణ స్థలాన్ని జియో-ట్యాగింగ్ చేసి, యాప్‌లో పొందుపరిచారు. నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇళ్లు అందేలా పకడ్బందీ కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ పథకం నిర్మాణ వేగాన్ని పెంచడానికి, ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందిస్తోంది. ఈ నిర్ణయం వల్ల లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు, నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతున్నాయి. కొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకోగా, మరికొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రభుత్వం ఇళ్లను ప్రారంభించడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో.. పథకంపై ప్రజల్లో ఆశలు పెరుగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం గత ప్రభుత్వం అమలు చేసిన డబుల్ బెడ్‌రూమ్ పథకం మాదిరిగా కాకుండా, నిధులు నేరుగా లబ్ధిదారులకే అందిస్తారు. లబ్ధిదారులకు రూ. 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వ లక్ష్యం. త్వరలో లిస్ట్ 2 జాబితాలో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లను అందించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సొంత స్థలం లేని వారికి ప్రభుత్వం స్థలంతో పాటు.. రూ.5 లక్షలను అందించనుంది. వీరు కూడా లిస్ట్ 2లో భాగంగా ఉంటారు.

## నేడు 79వ స్వాతంత్ర్య దినోత్సవం జాతినుద్దేశించి ప్రసగించనున్న ప్రధాని

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ ఆగస్టు 15**



భారతదేశం నేడు ఆగస్టు 15, 2025) 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1947లో దాదాపు 200 ఏళ్ల బ్రిటిష్ పాలన బారి నుండి బయటపడి, భారతదేశం చివరకు స్వాతంత్ర్యం పొందిన చారిత్రాత్మక సందర్భాన్ని ఈ రోజు సూచిస్తుంది. వేడుకలను ప్రారంభించడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉదయం 7:30 గంటలకు ఢిల్లీలోని ఐకానిక్ ఎర్రకోటకు చేరుకుంటారు. గౌరవ వందనాన్ని స్వీకరించిన తర్వాత జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఉదయం 7:45 గంటలకు, ప్రధానమంత్రి 17వ శతాబ్దపు ప్రసిద్ధ స్మారక చిహ్నం అయిన ఎర్రకోట ప్రాకారాల నుండి జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. 2014లో తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇది వరుసగా 12వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం అవుతుంది.

మూలాల ప్రకారం.. ప్రధాని మోదీ ప్రసంగం భారతదేశం యొక్క ప్రపంచ దృష్టికోణం , అంతర్జాతీయ భాగస్వామ్యాలు, దేశాన్ని రక్షించడంలో సాయుధ దళాల కీలక పాత్రపై దృష్టి సారిస్తుందని వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 22న 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కూల్చివేసేందుకు భారత దళాలు నిర్వహించిన ఖచ్చితమైన దాడులైన ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రదర్శించిన ధైర్యాన్ని ప్రధాని హైలైట్ చేస్తారని భావిస్తున్నారు.

జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించడానికి ప్రధాని మోదీ కేంద్ర మద్దతును ప్రకటించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. కేంద్ర పాలిత ప్రాంత గవర్నర్ సిఫార్సు చేసిన ఈ ప్రతిపాదన తర్వాత ఆ ప్రాంతానికి రాష్ట్ర హోదాను పునరుద్ధరించడానికి శాసన మరియు పరిపాలనా చర్యలు తీసుకుంటారని వారు తెలిపారు.

అలాగే, ఆయన ప్రసంగంలో నాలుగు ప్రధాన ఇతివృత్తాలు ప్రముఖంగా కనిపించే అవకాశం ఉంది- సాయుధ దళాల సేవను గుర్తించడం, మేక్ ఇన్ ఇండియా చొరవ కింద స్వదేశీ రక్షణ ఉత్పత్తిని పెంచే చర్యలు, మహిళా సంక్షేమం మరియు రైతుల మద్దతు కోసం కొత్త విధానాలు, భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడానికి ఆర్థిక రోడ్‌మ్యాప్.

ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆపరేషన్ సిందూర్ జరిగి 100 రోజులు పూర్తి కావడానికి గుర్తుగా ఉంటాయి . సాయుధ దళాల విజయానికి నివాళిగా ఎర్రకోటను ఆపరేషన్ ఇతివృత్తంతో అలంకరించారు. స్మారక చిహ్నం గోడలపై పెద్ద ఆపరేషన్ సిందూర్ లోగోలు పెయింట్ చేయబడ్డాయి.

## నాలెడ్జ్ ఎకానమీదే భవిష్యత్

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి సంపద సృష్టి జరగాలంటే నాలెడ్జ్ ఎకానమీ ప్రధానమని, అందుకే విద్య, నైపుణ్యాలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత త్రివిధ దళాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలను తిలకించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో 64 లక్షల మందికి ఏడాదికి రూ.33 వేల కోట్లను పింఛను రూపంలో చెల్లిస్తున్నట్లు చెప్పారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్

## భారత ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15




దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకుశిరస్సు వంచి నమస్కరిస్తున్నా

గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది.

అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది.

మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం..

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం.

ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది.

కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు... ఆ దిశగా కార్యాచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు.

దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్ ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు.

పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు.

ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ..

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం.

స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది.

శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది.

శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు.

ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో... పదేళ్లలోనో సాధించిన విజయం కాదు.

దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది.

ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది.

ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం.

వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం.

ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను.

ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది.

2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం.

ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం.

రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం.

సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం.

కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం.

ఎస్సీ వర్గీకరణతో దశాబ్ధాల నిరీక్షణకు తెరదించాం.

ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు%ౌ% అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా.

ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం...

మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం..

ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది.

మా ఆలోచనలో స్పష్టత ఉంది%ౌ%అమలులో పారదర్శకత ఉంది.

అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం.

పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ

తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం.

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన. దీనికి చరిత్రే సాక్ష్యం.

70 ఏళ్లు పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది.

అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది.

13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం.

ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు.

ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం.

ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా.

ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది.

రేషన్ కార్డు... ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక.

ఒక భరోసా...భావోద్వేగం.

ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు.

ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురు చూపులకు పరిష్కారం లభించింది.

ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం.

పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది.

పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి.

పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది.

ఇది మేం తెచ్చిన మార్పు.

తెలంగాణ రైతుకు 2022, మే 6న వరంగల్ వేదికగారూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం.

గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం.

రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం.

ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదు.

తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం.

"ఇందిరమ్మ రైతు భరోసా" కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం.

కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.

రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం.

కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం.

పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం.

7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం.

సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం.

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.

దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం.

ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి.

మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం

అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం.

తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.

దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం.

రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.

సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది.

స్థానిక సంస్థలలో...విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం.

50 రోజుల పాటు సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం.

దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం.

రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం.

మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం.

దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ.

సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం

గ్రూప్- 1 లో 15, గ్రూప్ -2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చాం.

ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం.

మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం.

బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం.

27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం.

రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం..

మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం.

బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం.

ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యింది.

ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి.

రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చింది.

యువత తెలంగాణ శక్తికి ప్రతీక.

గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది.

ఆ కుట్రను మేం ఛేధించాం.

ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం.

ఈగల్ పేరుతో ఏర్పాటైన వ్యవస్థ రాష్ట్రం మూల మూలలా నిశితంగా నిఘా పెట్టింది.

డ్రగ్స్ మాయగాళ్ల వెన్నులో వణుకు పుట్టిస్తోంది.

20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. .

# ఉగ్రవాదులకు గట్టిగుణపాఠం చెప్పాంసింధు జలాలు భారత్ హక్కు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15

ఆపరేషన్ సింధు వీర జవాన్లకు ప్రధాని మోదీ సెల్యూట్ జెండా ఆవిష్కరణ అనంతరం ఎర్రకోటపై ప్రధాని మోదీ మాట్లాడుతూ పహల్ గ్రామంలో మతంపేట ఉగ్రవాదులు నరమేధం సృష్టిస్తారు భారత సైన్యం ఆపరేషన్ సింధూరితో ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పింది.

పాకిస్థాన్లోకి చర్చి కెళ్ళి మరీ ఉగ్రవాద స్థావరం ద్రోహం చేసిన భారత త్రివిధ దళాలను సైన్యానికి నా సెల్, సింధూ నది భారత్ పూర్తి హక్కులు ఉన్నాయి నీళ్లు రక్తం కలిసి ప్రవహించలేవు



# 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మహబూబాబాద్ లో జెండా ఎగరవేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ బలరాం నాయక్...






నివాస్ న్యూస్ ప్రతినిధి

ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మహబూబాబాద్ లో జెండా ఎగరవేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ బలరాం నాయక్ గారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జేఎన్టీయూ మెయిన్ క్యాంపస్ లో వైస్ చైర్మన్ గారు నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల యొక్క ప్లేస్మెంట్ కూకట్పల్లి యందు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీనివల్ల జేఎన్టీయూ మహబూబాబాద్ విద్యార్థులకు మంచి కంపెనీలలో ప్లేస్మెంట్స్ దొరకడానికి అవకాశం లభిస్తుంది కావున విద్యార్థులు భవిష్యత్తులో కష్టపడి చదువుకొని విద్యతో పాటు క్రీడల యందు కూడా ఆసక్తిని చూపుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సమాజ సేవ చేయాలని మరియు దేశం యొక్క సర్వోన్నత అభివృద్ధి కోసం టెక్నికల్ రంగంలో రాణించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.....

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్






నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: భారతీయులందరికీ పండుగ రోజు అయిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల లో భాగంగా బాపూజీ నగర్ లోని మహాత్మా గాంధీ ఫౌండేషన్ వద్ద సాయిబాబా గుడి పక్కన గల చిన్న శిశుమందిర్ నందు మరియు వర్తక సంఘం బిల్డింగ్ యందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ చే జరిగింది. ఈ సందర్భంగా ఆటల పోటీలలో గెలిచిన చిన్న శిశు మందిర్ స్కూల్ చిన్నారులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. శాస్త్రివిగ్రహం వద్ద వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల కృష్ణ చే సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం వద్ద వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు సంక రమ చే మరియు పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వాసవి క్లబ్ అధ్యక్షులు సంక సర్వేశ్ చే జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల కృష్ణ , చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రెజరర్, దాసరి రాము, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు తాటి కొండ సురేష్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, జూపల్లి దుర్గాప్రసాద్,శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు తోటజ్యోతి,రమేష్, ఆరంజ్ మెడికల్ గూడెపు శ్రీనివాస్, ఆడెపు నాగరాజు,దారా నరసింహారావు, ఉప్పల వెంకటేశ్వర్లు, రాయపూడి ప్రదీప్,కటుకూరి సుధాకర్, సంకా సర్వేశ్,చిరునోముల ప్రసాద్, చవ్వ సంతోష్,కేశవ్, గుబ్బ దుర్గ, దారా శంకర్, దారా మాధవి, దొంతు మౌనిక, పాల్గొన్నారు.

# మక్తల్ లో జనసేనపార్టీ ఆద్వర్యం లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు

## డాక్టర్ మణికంఠ గౌడ్ జాతీయ పతాక ఆవిష్కరించారు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకుని జనసేనపార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆద్వర్యం లో జాతీయ జెండా పతాక ఆవిష్కరణ జరిగింది, అనంతరం డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం అంత సులబంగా రాలేదు ఎందరో మహనీయుల పోరాటం త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం రావడం జరిగింది ఆ రోజు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు అలుపెరగని పోరాటం ఎందరో వీరుల వీరోచిత పోరాటం మరెందరో మహానుభావుల త్యాగాలను మనం మరవలేం మనం వారిని ఎల్లపుడు స్మరించుకుంటూ ఉండాలి. స్వాంతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అవుతున్న ఇంకా మన దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుంది విద్యా వైద్యం నీరు గూడు గుడ్డ ఇలా ఇంకా నిరుద్యోగం రైతుల సమస్యలు అవినీతి రాజకీయాలు మరియు దేశ ప్రజలు ఇంకా చైతన్యం కావాలి నోటుకు ఓటు అనే సంప్రదాయాన్ని పారద్రోలి మంచి సరి అయిన ప్రజాప్రతినిధి ను ఎన్నుకుని దేశనిర్మాణం లో పలు పంచుకొనే లా నాయకులను ఎన్నుకోవాలి ముఖ్యంగా యువత భారతదేశ దశ దిశ ను మార్చే శక్తి ఉంది కావున యువత అన్ని రంగాల్లో లాగా రాజకీయం లో కూడా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు జన సైనికులు పాల్గొనడం జరిగింది మక్తల్ నియోజకవర్గం డాక్టర్ మణికంఠ గౌడ్ టీం

# ముడుమల్ గ్రామంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


## జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్..

నివాస్ న్యూస్ ప్రతినిధి




నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ముడుమాల గ్రామం.గ్రంథాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, మాజీ సర్పంచ్ యస్ అశోక్ గౌడ్, బిజెపి నాయకులు దండు రాఘవేంద్ర, దండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వాకిటి భీమశంకర్,కాద్రు తమ్మప్ప, గడుగు వెంకటేష్,బీఆర్ యస్ నాయకులు జి వెంకటేష్,అంజప్ప,మజీద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల పాటలు, ఉపన్యాసాలు, అభినయ గేయాలు ఆకట్టుకున్నాయి. తదనంతరం అథితులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం జరిగిన విధానం మరియు దేశనాయకుల త్యాగాలను స్మరించుకున్నారు. అదేవిధంగా గతంలో ముడుమాలలో పనిచేసిన మన్యం కొండ సార్ అబ్దుల్ హమీద్ జ్ఞాపకార్ధం విద్యార్థులకు గ్రంథాలయాన్ని ప్రారంభించి,విద్యార్థులకు అందుబాటులో తీసుకువచ్చారు. అనంతరం దాత గడుగు వెంకటేష్ మరియు అథితుల చేతుల మీదుగా కబడ్డీ,స్కిప్పింగ్,ముజ్యికల్ చైర్,బాస్కెట్ బాల్,డ్రాయింగ్,క్విజ్, పద్యాల పోటీ,ఎక్కాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు.కార్యక్రమం ముగిసిన తరువాత విద్యార్థులకు, అథితులకు మరియు తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు స్వీట్స్,టిఫిన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్,ఆస్మా నిషాత్,జ్యోతి,పద్మావతమ్మ,వాలంటీర్ శిరీష, పూర్వ విద్యార్థులు కోమటి రఘు,దండు శ్రీనంద్,మౌల,శ్రీనివాస్ గౌడ్,టి నరసింహ,ఏల్పేటి వెంకటేష్,రిపోర్టర్ చెన్నయ్య గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఏల్పేటి మారేప్ప, యువరాజ్,రామప్ప, మారేప్ప, శ్రీను,రాజేందర్ గౌడ్,రఫీ,మైనుద్దిన్,మంగలి రమేష్,గోపాల్,వై కృష్ణయ్య,రంగప్ప తదితరులు పాల్గొన్నారు..

# నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు



అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 15

ఏపిలో పీఎం సూర్యఘర్ పథకం కింద సీఎం చంద్రబాబు సొంత జిల్లా స్వగ్రామం నారావారి పల్లెకు స్కోచ్ అవార్డు దక్కింది. పైలట్ ప్రాజెక్టుగా ఎ.రంగంపేట, కందులవారిపల్లి, చిన్నరామాపురం, నారావారిపల్లెలో 1600ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను తక్కువ వ్యవధిలో అధికారులు పూర్తిచేశారు. దీనికి గుర్తింపుగా 'స్వర్ణ నారావారిపల్లె' కింద గుర్తిస్తూ స్కోచ్ గ్రూప్ తిరుపతి జిల్లా కలెక్టర్కు లేఖ పంపింది. సెప్టెంబరు 20న ఢిల్లీలో జరిగే స్కోచ్ సదస్సులో అధికారులు అవార్డును అందుకోనున్నారు.

# ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 15


పెన్షన్ 4 వేలు చేశాం, దివ్యాంగులకు 6 వేలు, పూర్తిగా బెడ్ కే పరిమితం అయితే 15 వేలు ఇచ్చాం 67 లక్షల 27 వేల మంది పిల్లలకు రూ.10,091 కోట్లు తల్లికి వందనం ఇచ్చాం అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకి రూ.7 వేల సాయం మొదటి విడతగా ఇచ్చాం దీపం పథకం కింద 2 కోట్ల సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందించాం ఈ రోజు నుండి స్త్రీ శక్తి కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్నాం. 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నిర్వహించి టీచర్ ఉద్యోగాల భర్తీ చేస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రూ.9.35 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నాం. ఆర్సెలర్ మిట్టల్, ఎన్టీపీసీ, బిపిసిఎల్, టిసిఎస్, కాగ్నిజెంట్, సత్వా, ఏఎన్ఎస్ఆర్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, రెన్యూ ఇలా అనేక పెద్ద సంస్థలు ఏపీకి వచ్చాయి.

# క్రీడా రంగంలో ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రం అందుకున్న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహేందర్



కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.మహేందర్,కోచ్ పి.నాగేందర్ లను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కలెక్టరు జితేష్ వి పాటిల్ అభినందించి ప్రశంస పత్రం బహూకరించారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో అథ్లెటిక్ ఛాంపియన్ సాధించడంలో నేలను కృషి చేస్తున్నందుకు గాను ఈ అవార్డు దక్కింది.ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. పట్టణాల నుండి,గిరిజన మారుమూల ప్రాంతాల నుంచి గాని అథ్లెటిక్ విద్యార్థులు తయారుచేసి జాతీయ స్థాయిలో రాణించడానికి మరింత కృషి చేస్తానని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ మహేందర్ మరియు కోచ్ నాగేందర్ అన్నారు.

# భాష కంటే కామన్సెన్స్ ముఖ్యం:సీఎం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15

ఇంగ్లిష్ వచ్చినంత మాత్రాన గొప్పవారు కాదని సీఎం రేవంత్ క్రెడాయ్ ప్రాపర్టీ షోలో అన్నారు. 'నేను పెద్దపెద్ద ఇంగ్లిష్ చదువులు చదువుకోకపోయినా నాకు కామన్సెన్స్ ఉంది. లాంగ్వేజ్ వస్తే నాలెడ్జ్ ఉన్నట్టు కాదు. అది కమ్యూనికేషన్ కోసం మాత్రమే. అమెరికాలో బిచ్చగాళ్లకు కూడా ఇంగ్లిష్ వస్తుంది. చైనా, జపాన్, జర్మనీ పౌరులకు ఇంగ్లిష్ రాకపోయినా ప్రపంచాన్ని శాసిస్తున్నారు. తెలివితేటలకు, భాషకు సంబంధం లేదు' అని తెలిపారు.

# ఘనంగా సాగుతున్న వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సవాలు.

**3 రోజులుగా సందడే సందడి.**
**ఉత్సవాలను పర్యవేక్షిస్తున్న శ్రీమతి గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, వీ ఎన్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, పోరిక అర్పిత.**



హనుమకొండ జిల్లా ఆగస్టు 15 న్యూస్ హనుమకొండ, ఆగస్టు 15, ఈనెల 12 నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన బంజారా తీజ్ ఉత్సవాలు హన్మకొండ పట్టణంలోని వికాస్ నగర్ లో మూడు రోజులుగా ఘనంగా భక్తిశ్రద్ధలతో బంజారా బాలికలు ఆడపడుచులు వారి కుటుంబ సభ్యులు వందల సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను నిర్వహిస్తూ పట్టణంలో తమ ఐక్యతను ఉనికిని చాటుకుంటున్నారు. తమ సాంప్రదాయమైన ఆటపాటలతో సంస్కృతిగా కార్యక్రమాలకు సందడి చేస్తున్నారు. ఈనెల 21తో ముగియనున్న తేజు ఉత్సవాల సందర్భంగా మరింత శోభను తెచ్చే విధంగా ఈ ఉత్సవాల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముఖ్యంగా వికాస్ నగర్ హనుమకొండలో నిర్వహిస్తున్న బంజారా తీజ్ ఉత్సవాలు పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి ఇతర కులాల వారు సైతం ఉత్సవాల్లో పాల్గొనడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఈ ఉత్సవాలను గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, వి ఎన్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, పోరిక అర్పిత, ధరంసోత్



అనసూయ, బానోతు సోనీ, వాంకుడోత్ వీరన్న నాయక్, బానోత్ వసంత నాయక్, లావుడియా రాజు నాయక్, నునావత్ జవహర్లాల్ నాయక్, గూగులోతు గోపి సింగ్ నాయక్, బానోతు వెంకన్న నాయక్, మూడు రమేష్ నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, బుక్యా శ్రావణ్ నాయక్, జాటోత్ సమూలాల్ నాయక్, మరియు 20 మంది ఉత్సా కమిటీ టీం లీడర్లు పర్యవేక్షిస్తూ ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఆకర్షణగా నిలుస్తున్నారు....

# ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ

**దేశవ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ**
'ఆపరేషన్ సిందూర్' పేరుతో వాయుసేన హెలికాప్టర్ల ప్రత్యేక ప్రదర్శన
వేదికపై పూల వర్షం కురిపించిన ఎంఐ-17 హెలికాప్టర్లు
వేడుకల్లో పాల్గొన్న 2,500 మంది ఎన్‌సీసీ, 'మై భారత్' వాలంటీర్లు
ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా జరుపుకుంటోంది. ఈ చారిత్రక వేడుకల సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాయుసేన హెలికాప్టర్లు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వడం, వేదికపై పూల వర్షం కురిపించడం ఈ ఏడాది వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

శుక్రవారం ఉదయం సుమారు 7:30 గంటలకు ప్రధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత, వాయుసేనకు చెందిన ఫ్లయింగ్ ఆఫీసర్ రషికా శర్మ సహాయంతో ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలాపనతో ఆ ప్రాంతం మార్మోగగా, 21 తుపాకులతో గౌరవ వందనం సమర్పించారు. పతాకావిష్కరణ జరిగిన వెంటనే, భారత వాయుసేనకు చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు ఆకాశంలో కనువిందు చేశాయి. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని ప్రదర్శించగా, మరొకటి 'ఆపరేషన్ సిందూర్' బ్యానర్‌ను ప్రదర్శిస్తూ వేదికపై పూల వర్షం కురిపించింది. సాయుధ దళాల త్యాగనిరతికి గుర్తుగా ఈ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ప్రధాని మోదీ ఎర్రకోట బురుజుల నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఇది ఆయనకు వరుసగా 12వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కావడం విశేషం. ఈ వేడుకల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 2,500మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్'వాలంటీర్లు కూడా పాల్గొన్నారు. వీరంతా జ్ఞానపథ్ వద్ద 'నయా భారత్' లోగో ఆకారంలో కూర్చుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# ఆదివాసీల అభ్యున్నతికి కృషి

పాడేరు:అల్లూరి జిల్లాలో అన్ని రంగాల్లో గిరిజనుల సంక్షేమానికి అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలతో వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు. స్థానిక తలార్‌సింగి ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రగతి సాదనలో అల్లూరి జిల్లాలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను చేరుకొనుటకు జిల్లా స్థాయిలో ఒకటి, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో మూడు విజన్ మోనిటరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పి 4 అనే విధానాన్ని ద్వారా జిల్లాలో 92.214 అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి వారిని మార్గదదర్శులతో అనుసందానం చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు.

# ఉత్తమ రవాణా శాఖ అధికారిగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య

**నిత్యం మొక్కలు నాటడం, రక్తదానం,రోడ్డు భద్రత అవగాహన... సేవలకు గుర్తింపు**

నివాస్ న్యూస్ భద్రాచలం

భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్‌గా,అలాగే అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు టి జి ఓస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడుగా విధులు నిర్వహిస్తున్న సంగం వెంకట పుల్లయ్య , తన వృత్తి ద్వారా సమాజానికి రోడ్డు భద్రత – ప్రమాదాలు నివారణ కోసం వినూత్న పద్ధతుల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తూ,ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం కల్పించడంలో విశిష్టమైన సేవలు అందించారు.

రోడ్డు భద్రత అవగాహనతో పాటు ఆయా సందర్భాలు పురస్కరించుకొని హెల్మెట్స్ పంపిణి చేయడం,

ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెండ్లి రోజు వంటి ప్రత్యేక సందర్భాలలో, అలాగే లెర్నింగ్ లైసెన్స్,డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సందర్భాలలో కనీసం ఒక మొక్కను నాటి ప్రేమతో పెంచాలని పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సహిస్తున్నారు.

రక్తదానం ద్వారా అవసరార్థుల ప్రాణాలను కాపాడాలని,రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి చేర్చేలా చర్యలు తీసుకుని గుడ్ సమారిటన్ గా నిలవాలని పౌర బాధ్యతను గుర్తు చేస్తున్నారు.

ఈ సేవలను గుర్తించి, 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా "ఉత్తమ రవాణా శాఖ అధికారి" గా ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ అవార్డును రాష్ట్ర మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. అవార్డు రావడానికి తోడ్పాటు అందించిన జిల్లా రవాణా శాఖాధికారి వి.వెంకట రమణ కు,ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ కు,తనకు ప్రోత్సాహం అందిస్తున్న రవాణా శాఖ ఉన్నతాధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు వృత్తిపట్ల మరింత బాధ్యతను పెంచిందనీ.. మరింత ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తాను అని తెలియజేసారు.ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా టీజీవో కార్యవర్గ సభ్యులు,గెజిటెడ్ అధికారులు,ఉద్యోగులు, కార్మికులు మరియు రవాణా శాఖలోని ఉద్యోగులందరికీ టి జి ఓటస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున శుభాకాంక్షలు తెలిపారు.

# 79వ స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించిన శివానందపురి కాలనీవాసులు హాజరైన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి...






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు, 15 నివాస్ న్యూస్ ప్రతినిధి:- దమ్మాయిగూడ మున్సిపాలిటీ శివానందపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించబడింది. మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ డి ఈ ఈ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, వాడపల్లి శ్రీనివాస్, గోవర్దన్ రెడ్డి, సత్యనారాయణరాజు ,పాములు పూర్ణ చారి, పెద్ది రాజు, నరేందర్ రెడ్డి, మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ఫుట్పాత్ ను కబ్జా చేసుకుని అక్రమ షెడ్డు నిర్మిస్తున్న పట్టించుకోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది...








మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం ఆగస్టు, 15 నివాస్ న్యూస్ ప్రతినిధి:- నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు లో ప్రధాన రహదారి రోడ్డు ఫుట్పాత్ ను కబ్జా చేసుకుని అక్రమ షెడ్డు నిర్మిస్తున్న పట్టించుకోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అబిట్టి అక్రమ నిర్మాణం పై నగర మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సిబ్బందికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని స్థానికులు రాబోతున్నారు రాంపల్లి ఎక్స్ రోడ్ నుండి కీసరవెల్లి ప్రధాన రహదారి కి ఆనుకొని రోడ్డును కబ్జా చేసి అక్రమంగా షెడ్డు నిర్మాణం చేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఎందుకు స్పందించడం లేదు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు లక్షల్లో వేతనాలు తీసుకుంటూ అది చాలాదంటూ లంచాలకు అలవాటు పడి ఇలాంటి అక్రమ నిర్మాణదారులకు ప్రోత్సహించడం వల్ల మున్సిపాలిటీ నిధులకు భారీ గండి పడుతుందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి అక్రమ కట్టడాలు అదేవిధంగా వారిని ప్రోత్సహిస్తున్న అధికారులను తక్షణమే ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిన్నారం మండల కేంద్రంలో రైతుల పొలాల దగ్గరికి వెళ్లి రైతులకు శాలువాతో సన్మా నం





సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 15

సంగారెడ్డి జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు

# పి ఎం వికసిత్ భారత్ యోజన' పథకాన్ని ప్రకటించిన మోదీ



**ఢిల్లీ,/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్15**

ప్రధాని మోదీ కొత్త పథకాన్ని ప్రకటించారు. ఎర్రకోటపై ఫ్రీడమ్ స్పీచ్ సందర్భంగా 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా యువత కోసం రూ.లక్ష కోట్ల నిధులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. తొలిసారి ఉద్యోగం సాధించినవారికి రూ. 15వేల ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు. ఉపాధి అవకాశాలు కల్పించే కంపెనీలకు కూడా కేంద్రం ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# క్లౌడ్ బరస్ట్46కు చేరిన మృతుల సంఖ్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15**

జమ్మూకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం క్లౌడ్ బరస్ట్ విలయం సృష్టించింది. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. దీని కారణంగా భారీ ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకు 46 మృతదేహాలను వెలికి తీశామని అధికారులు చెబుతున్నారు. శిథిలాల కింద మరింత మంది చిక్కుకుని ఉండవచ్చని అంటున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 160 మందిని కాపాడారు. వీరిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉంది.

# నేటి నుంచి అందుబాటు లోకి ఫాస్టాగ్ వార్షిక పాస్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 15**

ఫాస్టాగ్ వార్షిక పాస్ నేటి(ఆగస్టు 15) నుంచి అందుబాటులోకి రానుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రం ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను విడుదల చేస్తుంది. ఈ పాస్ ద్వారా హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలలో ఒక ఏడాది లేదా 200 ట్రిప్పుల వరకు టోల్ ఫ్రీ ప్రయాణం చేయవచ్చు. ఈ పాస్ ధర రూ.3,000గా నిర్ణయించారు. వార్షిక పాస్ ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది.

# మొయినాబాద్ ఫామ్ హౌస్ లో లిక్కర్ పార్టీపై దర్యాప్తు చేస్తున్నాంరాజేంద్ర నగర్ డీసీపీ శ్రీనివాస్




**హైదరాబాద్ న్యూస్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 15**

మొత్తం 51 మందిని అదుపులోకి తీసుకున్నాం వీరిలో 14 మంది పురుషులు, 37 మంది మహిళలు ఉన్నారు అందరూ ఆఫ్రికన్ కంట్రీస్ కి చెందిన వాళ్లే 65 బీర్లు, 20 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశాం వీరి వీసా స్టేటస్ గురించి ఇమ్మిగ్రేషన్ అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్నాం ఇమ్మిగ్రేషన్ అధికారులు తనిఖీలు పూర్తైన తరువాత డ్రగ్స్ టెస్టులు నిర్వహిస్తాం ఫామ్ హౌస్ యజమానిపై కేసు నమోదు చేస్తాము –శ్రీనివాస్, రాజేంద్రనగర్ డీసీపీ.

# తేజావత్ బాలు నాయక్ హెడ్ కానిస్టేబుల్ ఈ రోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ తీసుకున్నారు.



హనుమకొండ జిల్లా ఆగస్టు, 15 నివాస్ న్యూస్ ప్రతినిధి:– శుభశాయంత్రము మన మారుతి కాలనీ తేజావత్ బాలు నాయక్ హెడ్ కానిస్టేబుల్ ఈ రోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్లి తీసుకున్నారు.వారి 30 సంవత్సరాల సర్వీస్ లో ఎన్నో రివార్డ్స్, అవాడ్స్, మరియు సేవ పథకం తీసుకున్నారు.ఇలాగే ముందు ముందు పథకాలు అందుకోవాలని కోరుతూ. ఈ శుభసందర్భంలో వారికి మనస్ఫూర్తిగా మారుతి కాలనీలోని గోర్ బంజారా వెల్ఫేర్ సొసైటీ కాలనీవాసులు శుభాకాంక్షలు తెలియజేసినారు...

# వర్షంలో తడుస్తూ అమరులకు నివాళులర్పించిన రాష్ట్రపతి



**ఢిల్లీ/హైదరాబాద్ విమానాస్ న్యూస్ ఆగస్టు 15**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దేశభక్తిని కనబర్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద అమరులకు త్రివిధ దళాధిపతులతో కలిసి నివాళులర్పించారు. ఓ వైపు జోరు వాన కురుస్తున్నా లెక్క చేయలేదు. కార్యక్రమాన్ని కొనసాగించారు. సోషల్ మీడియాలో ఈ వీడియోను చూసిన నెటిజన్లు గూస్‌బంప్స్ తెప్పిస్తోందని కామెంట్లు చేస్తున్నారు.

# ఇంటర్ తోపాటు నాలుగేళ్లు ఏపీ లో చదివినవారే లోకల్ హైకోర్టు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 15**

ఏపీలో విద్యార్థుల స్థానికతపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో ఇంటర్ తోపాటు నాలుగేళ్లు చదివినవారే స్థానికులని తేల్చిచెప్పింది. లోకల్ అంశంపై రాష్ట్రపతి ఉత్తర్వుల్లో స్పష్టంగా నిర్వచించారని పేర్కొంది. ఆ ఉత్తర్వులకు అనుగుణంగా ఉంటేనే లోకల్ అభ్యర్థులని, లేదంటే నాన్ లోకల్గా పరిగణించాల్సి ఉంటుందని తెలిపింది. స్థానికతపై పలువురు విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజ్‌భవన్‌లో "ఎట్ హెూం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 15**

కార్యక్రమం భాగంగా ఆహ్లాదకరంగా జరిగింది. రాజ్‌భవన్ ఆవరణ లో ఏర్పాటు చేసిన వేదికగా సాయంత్రం ఈ కార్యక్రమం కొనసాగింది. ఆహ్వానితులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి సమీరా నజీర్ తేనీటి విందు ఇచ్చారు. సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయన సతీమణి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ దంపతులు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు గద్దె రామోహన్, సీనియర్ అధికారులు, పద్మ పురస్కార గ్రహీతలు, ఐఏఎస్, ఐపీఎస్? అధికారులు, జిల్లా కలెక్టర్ జీ. లక్ష్మీశ, ఇతర క్రీడాకారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, కళాకారులు, ఇతర ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు.

## ఐటిడిఏ కారాల్యయాల్లో జెండా పండగ

చింతూరు: స్వతంత్ర దినోత్సవాల్లో భాగంగా శుక్రవారం చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వభరత్ జాతీయ జెండాను కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం స్వతంత్ర పోరాట కాలంలో జీవించిన వీఆర్‌పురం గ్రామానికి చెందిన పత్తిపాక గ్రామస్తుడు శ్యామల వెంకటరామయ్యకు సన్మానించినారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా, ఎపిఓ జనార్దన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య,

# ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు





**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 15**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:–

ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు, అగ్రో రైతు సేవా కేంద్రాలు, డిసిఎంఎస్ కేంద్రాలు , ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు,అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు..

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతును రాజు చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్న తరుణంలో రైతులు ఎవరు అధైర్య పడొద్దని రైతులకు కావలసినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులందరికీ దశలవారీగా ఎరువులు అందుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు రైతులకు విజ్ఞప్తి చేశారు...

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పి.ఎ.సి.యస్ చైర్మన్ కన్నయ్య, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగళి వెంకట్ రామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్ మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి,మాజీ సొసైటీ చైర్మన్ లక్ష్మా రెడ్డి,నాయకులు మదన్ గౌడ్,జిల్లా నాయకులు శ్రీపాది సతీష్,ఉప్పరపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి రమేష్,,యూత్ నాయకులు ఎలికట్టే చిన్న రాజు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# అయ్యా బాబోయ్ఇలా తయారయ్యారు ఏంది రాములా.

**మరో విషాదకరమైన వార్త**
**మగాడు గుండె రాయి చేసుకొని చదవగల పిడుగులాంటి వార్త**
**ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య అసలు మర్డర్ స్కెచ్ ఎలా వేసిందో తెలుసా**
**వామ్మో వాయ్యోఏంది ఈ ఘోరలు!**




**శ్రీకాకుళం నివాస్ న్యూస్ ఆగస్ట్ 15**

ప్రియుడి మోజులో మాంగళ్య బంధం అడ్డుగా ఉందన్న కారణంగా ఓ భార్య.. మర్డర్ స్కెచ్ వేసింది. ప్రియుడితో కలిసి భర్తను చంపేసి చేతులు దులిపేసుకుంది. కానీ చేసిన పాపం వెంటాడటంతో ప్రియుడితోపాటు కటకటాల పాలైంది. శ్రీకాకుళం పాతపట్నంలోని మొండిగొల్లవీధికి చెందిన నల్లి రాజు (34)కు ఎనిమిదేళ్ల కిందట మౌనిక అనే యువతితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు అబ్బాయిలు సంతానం. అయితే మౌనికకు స్థానికంగా ఉండే గుండు ఉదయ్ కుమార్‌తో ఇటీవల వివాహేతర సంబంధం ఏర్పడింది. అటు ఉదయ్‌కుమార్‌కు కూడా అప్పటికే వివాహం జరిగింది. వీరి వ్యవహారం మోనిక భర్తకు తెలియడంతో తీరు మార్చుకోవాలని భార్యను పలుమార్లు మందలించాడు. అయితే మౌనికలో మార్పురాకపోగా ప్రియుడితో కలిసి భర్త అడ్డు తొలగించాలని ప్లాన్ వేసింది. ఉదయ్‌కుమార్ కూడా తన భార్యకు విడాకులిచ్చి ఇద్దరూ కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయ్ కుమార్ ఆడవేషం ధరించి రాజును రాత్రి వేళ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లడానికి వాట్సప్‌లో మెసేజ్‌లు పంపించాడు. రాజు తిరస్కరించడంతో ఈ ప్రయత్నం విఫలమైంది. రాజు మత్తులో ఉండగా ఇంట్లోనే చంపాలని మరో కుట్ర పన్నారు. అనంతరం ఇంట్లోనే రెండు రోజుల పాటు మౌనిక భర్త రాజుకు ఆహారంలో నిద్ర మాత్రలు కలిపింది. ఆగస్టు 5వ తేదీన అర్ధరాత్రి రాజు నిద్రపోయిన తర్వాత ఉదయ్‌తోపాటు మల్లిఖార్జున్ అనే మరో వ్యక్తికి ఫోన్ చేసి పిలిపించింది. నిద్రలో ఉన్న రాజు కాళ్లను మౌనిక, మల్లిఖార్జున్ కదలకుండా గట్టిగా పట్టుకోగా, ఉదయ్ అతని ముఖంపై దిండుతో అదిమి ఊపిరిఆడకుండా చేసి హత్య చేశారు. ఆ తర్వాత రాజు బైక్‌ను స్థానిక ఎస్సీ కాలనీలో ఉంచారు. ఉదయ్, మల్లికార్జున్‌లు మరో బైక్‌పై రాజు మృతదేహాన్ని తీసుకొచ్చి రాజు బైక్ ఉంచిన ప్రాంతంలో పడేసి వెళ్లిపోయారు. ఈ తర్వాత భర్త కనిపించడంలేదంటూ మోనిక కుటుంబసభ్యులకు ఫోన్ చేసి నాటకం మొదలెట్టింది. ఆగస్టు 7న ఉదయం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మౌనిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసుపెట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించగా అసలు గుట్టురట్టైంది. దీంతో ఉదయ్‌కుమార్, మల్లికార్జున్‌తోపాటు మోనికను అరెస్ట్ చేసి పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించగా నేరం అంగీకరించారు.

# వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం!



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ఆగస్టు 15**

వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం మైలారం వద్ద శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది,వరంగల్ – ఖమ్మం రహదారిపై ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది,ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 30 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. వరంగల్ నుంచి తొర్రూర్ వైపు వెళ్తున్న బస్సును కంటైనర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదం కారణంగా సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# మంత్రి చేతుల మీదగా అవార్డు అందుకున్న స్విమ్మర్ అబ్దుర్ రెహమాన్



సంగారెడ్డి, ఆగస్టు 15, నివాస్ న్యూస్....యువ స్విమ్మర్ ముహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్దిఖ్ స్విమ్మింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంగారెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య , జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కృషి, పట్టుదల, స్విమ్మింగ్ పట్ల అంకితభావాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేసిన డివైఎస్ఓ ఖాసిం బేగ్, స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, అసిస్టెంట్ కోచ్ శివ, డి ఎస్ ఏ సిబ్బంది అభినవ్, దీపిక, పవన్ కుమార్, స్విమ్మింగ్ పూల్ సిబ్బంది పవన్ చౌహాన్, కృష్ణ.


## వీధి కుక్కల తరలింపు.. ఢిల్లీలో పెట్ లవర్స్ ఆగ్రహం




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15

ఢిల్లీలో వీధి కుక్కల తరలింపుపై ఏర్పడిన వివాదం చిలిచిలికి గాలివానలా మారుతోంది. సోషల్ యాక్టివిస్ట్స్, పెట్ లవర్స్, సినీ తారలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీలో వీధి కుక్కలను తొలగించాలన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కార్యకర్తలు, జంతు ప్రేమికులు ఆజాద్ మైదానంలో నిరసన తెలిపారు. 'కోర్టు ఏకపక్షంగా తీర్పునిచ్చింది. రేపిస్టులను వదిలేసి మూగ జీవులను జైలులో వేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం?' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బాలికపై హత్యాచారం కేసులో నిందితుడికి 12 ఏళ్ల తర్వాత రెండు ఉరిశిక్షలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15

నిందితుడికి రెండు ఉరిశిక్షలు, రూ. 1.10 లక్షలు జరిమానా బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశం నిందితుడికి జైలు శిక్ష విధించిన పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజా రమణి 2013లో నల్గొండకి చెందిన 12 ఏళ్ల బాలికపై హత్యాచారం చేసిన నిందితుడు నిందితుడు నల్గొండకు చెందిన మోహమ్మీ ముకర్రం ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి అనంతరం హత్య చేసి.. మృతదేహాన్ని మురికి కాల్వలో పడేసిన నిందితుడు బాలిక కనిపించడం లేదని నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబసభ్యులు నిందితుడిపై పోక్సో, హత్య నేరం కేసు నమోదు చేసిన పోలీసులు పదేళ్లుగా నల్గొండ జిల్లా కోర్టులో నడుస్తున్న వాదనలు అయితే హత్య చేసినందుకు దోషి మహ్మద్ ముకర్రంకు ఐపీసీ ప్రకారం ఉరిశిక్ష రూ. 50 వేల జరిమానా, అలాగే అత్యాచారం చేసినందుకు పోక్సో చట్టం ప్రకారం ఉరిశిక్ష, రూ. 50 వేల జరిమానా, మరియు ఆధారాలు నాశనం చేసినందుకు ఐపీసీ చట్టం ప్రకారం ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 10 వేల జరిమానా విధించిన కోర్టు తీర్పు పై హర్షం వ్యక్తం చేసిన బాలిక కుటుంబ సభ్యులు.

## ఘోర రోడ్డు ప్రమాదం





వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 15

రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారులో సబ్ స్టేషన్ దగ్గర గోర రోడ్డు ప్రమాదం లారీ బస్సు డి దాదాపు 20 మందికి పైగా తీవ్ర గాయాలు వరంగల్ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న బస్సును తొర్రూరు నుండి వరంగల్ వస్తున్న లారీ బలంగా ఢీకొనడం బస్సు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

## మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

అంబాజీపేట :నివాస్ న్యూస్ ప్రతినిధి మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎవిఎల్. నరసింహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద ఎంఆర్ఓ బి.చినబాబు, మాచవరం పంచాయతీ వద్ద సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి వెంకట సుబ్బారావు,మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ లు, పోలీస్టేషన్ వద్ద ఎస్ఐ కె.చిరంజీవి, అంబాజీపేట సొసైటీ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ అరిగెల సూరిబాబు, ఎఎమ్‌సి కార్యాలయం వద్ద చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్,వెలుగు కార్యాలయం వద్ద అధ్యక్షురాలు మరియు విఓఎ లు, మండల పరిధిలో 16 పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, జడ్‌పి మరియు ఎంపిపి స్కూల్స్ వద్ద హైస్కూల్ హెచ్ఎం ల ఆధ్వర్యంలో స్కూల్స్ చైర్మన్ లు, సొసైటీల వద్ద సిఇఓల ఆధ్వర్యంలో ఆయా సొసైటీ చైర్ పర్సన్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## 30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం రహదారి మరమ్మతులు

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి








పటాన్చెరువు నివాస్ న్యూస్ ఆగస్టు 15

త్వరలో 80 లక్షల రూపాయలతో పూర్తిస్థాయి మరమ్మతులు రహదారి విస్తరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పటాన్చెరు పటాన్చెరు మండల పరిధిలోని ఓ ఆర్ ఆర్ జంక్షన్ నుండి ఇంద్రేశం మీదుగా బేగంపేట వరకు గల రహదారిని 30 లక్షల రూపాయల సొంత నిధులతో మరమ్మతులు చేపడుతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఇంద్రేశం పరిధిలో చేపడుతున్న రహదారి మరమ్మతు పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రేశం, బచ్చుగూడ, పోచారం, రామేశ్వరంబండ, పెద్దకంజర్ల, ఐనోలు, చిన్న కంజర్ల గ్రామాల పరిధిలో గృహనిర్మాణ రంగం శరవేగంగా అభివృద్ధి చెందడం మూలంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగిందని తెలిపారు. నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రహదారి విస్తరణ కోసం 22 కోట్ల రూపాయలు మంజూరు కాగా సాంకేతిక కారణాల మూలంగా నిధులు రద్దు అయ్యాయని తెలిపారు. తిరిగి రహదారి విస్తరణ కోసం ప్రస్తుత ప్రభుత్వానికి పూర్తిస్థాయి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. తాత్కాలిక మరమ్మతుల కోసం రెండు నెలల క్రితం 20 లక్షల రూపాయల సొంత నిధులతో గుంతలు పూడ్చడంతో పాటు ప్యాచ్ వర్క్ చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల మూలంగా రహదారి అస్తవ్యస్తంగా తయారైందని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవద్దన్న సంకల్పంతో తిరిగి 30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం నుండి ఐనోలు మీదుగా బేగంపేట వరకు రహదారి మరమ్మతుల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పూర్తి స్థాయి మరమ్మతుల కోసం ప్రభుత్వం 80 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ రవీందర్, ఏఈ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, బండి శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగురవేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 15

జాతీయ జెండా ఎగురవేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలలి జాతీయ జెండా ఎగురవేసినప్పుడు కాషాయ వర్ణం పైకి వచ్చేలా జాగ్రత్త తీసుకోవాలి. జెండాను పై నుంచి కిందికి వేలాడదీయకూడదు. పతాకానికి సమానంగా గానీ, ఇంకా ఎత్తులో గానీ ఏ ఇతర జెండా ఎగురకూడదు ఉద్దేశపూర్వకంగా నేలను లేదా నీటిలో, కాలిబాటలో వేయరాదు యూనిఫాం, అలంకరణ కోసం ఉపయోగించకూడదు. పోల్‌కు చిట్ట చివరనే ఎగురవేయాలి, సగం కిందకు దించి ఎగురవేయకూడద దెబ్బతిన్న, చెదిరిన జెండాను ప్రదర్శించకూడదు. ఫ్లాగ్ కోడ్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష కూడా విధించవచ్చు.

## స్వాతంత్ర్య దినోత్సవానికి గోల్కొండ ఫోర్ట్ ముస్తాబు



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 15

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గోల్కొండ కోట సిద్ధమైంది. ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి రాణి మహల్ వద్ద జెండా ఎగురవేయనున్నారు. పోలీసుల కవాతు, పతకాల ప్రదానంతో పాటు తెలంగాణ జానపద నృత్యరీతులు, కళారూపాల ప్రదర్శనకు కూడా ఏర్పాట్లు చేశారు. వేడుకల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## శ్రీశైలం సమీపంలో దారుణం.. నిద్రిస్తున్న చిన్నారిని లాక్కెళ్లిన చిరుత.. వెంటాడి కాపాడిన తల్లిదండ్రులు

### చెంచుగూడెంలో మూడేళ్ల చిన్నారిపై చిరుత దాడి
### పాపను నోటకరచుకుని పొదల్లోకి లాక్కెళ్లేందుకు యత్నం
### అప్రమత్తమైన తల్లిదండ్రులు, గ్రామస్థులు
### చిరుతను వెంటాడి పాపను రక్షించిన పోలీసులు
### చిన్నారి తల, పొట్టకు తీవ్ర గాయాలు.. ఆసుపత్రిలో చికిత్స




తల్లిదండ్రుల పక్కన నిద్రిస్తున్న మూడేళ్ల చిన్నారిని ఓ చిరుతపులి నోటకరచుకుని లాక్కెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన ప్రకాశం జిల్లాలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, తల్లిదండ్రులు వెంటనే స్పందించి ప్రాణాలకు తెగించి ఆ చిన్నారిని కాపాడుకున్నారు. ఈ దాడిలో పాపకు తీవ్ర గాయాలయ్యాయి.

వివరాల్లోకి వెళితే.. పెద్దదోర్నాల మండలం, శ్రీశైలానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్నారుట్ల చెంచుగూడేనికి చెందిన కుడుముల అంజయ్య, లింగేశ్వరి దంపతులు తమ మూడేళ్ల కుమార్తె అంజమ్మతో కలిసి బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడిన చిరుత, వారి పక్కనే నిద్రిస్తున్న చిన్నారి అంజమ్మ తలను నోట కరుచుకుని నెమ్మదిగా బయటకు ఈడ్చుకెళ్లింది.

చిన్నారి ఏడవడంతో తల్లిదండ్రులు ఉలిక్కిపడి లేచారు. కళ్లెదురుగా చిరుత తమ బిడ్డను లాక్కెళ్లడం చూసి ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే తేరుకుని కర్రలు చేతపట్టుకుని కేకలు వేస్తూ చిరుతను వెంబడించారు. వారి అరుపులకు గూడెం వాసులు కూడా మేల్కొని వెంటపడ్డారు. జనాలను చూసి భయపడిన చిరుత, కొంత దూరంలో పాపను పొదల్లో వదిలేసి అడవిలోకి పారిపోయింది.

ఈ ఘటనలో చిన్నారి తల, పొట్ట భాగాల్లో తీవ్రమైన గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే పాపను సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న ఎస్ఐ మహేశ్ ఘటనా స్థలానికి చేరుకుని చిన్నారిని, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం పాపను దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనతో ఆగ్రహం వ్యక్తం చేసిన గూడెం వాసులు, తమ గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్లే వన్యప్రాణుల దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గురువారం దోర్నాల-శ్రీశైలం ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న అటవీ, పోలీస్ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. గూడేనికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## ఫోన్ పే బాక్సులు వాడుతున్నారా..?

### భభ్రాజ మానం భజ గోవిందం! తస్మాత్ జాగ్రత్త..!

నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 15

బులుగు చొక్కాలు వేసుకొని వ్యాపారస్తులకు బురిడీ కొట్టిస్తున్న ఫోన్ పే యాజకులు...
లైఫ్ టైం ప్యాకేజ్ 1000 రూపాయలకే బంపర్ ఆఫర్ అని బురిడీ...
మంత్లీ రెంటల్ పైన కోట్లల్లో దోపిడి...
సెలబ్రిటీ వాయిస్ తో అట్రాక్షన్...
సెలబ్రిటీ వైస్ కి రెంటల్ కట్టాల్సిందే, అది కాక మంత్లీ పేమెంట్ వేరే...
ఫోన్ పే బాక్సుల మాయాజాలం...
ఎటువంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదంటూ వ్యాపారస్తులను నమ్మించి ప్రజల వద్ద నుండి కోట్లల్లో డబ్బులు దండుకుంటున్న ఫోన్ పే యాజమాన్యం.
ఒక్కసారి యాక్టివేట్ చేశారా అంతే సంగతులు...
కొన్ని రోజులు పని చేస్తాయి నోటిఫికేషన్లు సెలబ్రిటీ వాయిస్ తోటి అట్రాక్షన్ ఇస్తాయి...
ఆ తర్వాతే అసలు కథ మొదలు...




తిరిగి యాక్టివేషన్ కోసం షాపు నిర్వాహకులకు ముప్పు తిప్పలు పెట్టి మూరు చెరువుల నీళ్లు తాపిస్తారు.
నోటిఫికేషన్ వచ్చినా రాకున్నా రెంటల్ మాత్రం కట్టాల్సిందే.
ఇదేందయ్యా అంటూ నల్లగొండ ఫోన్ పే ఎస్ఎం ను ప్రశ్నిస్తే దురుసు సమాధానాలు,బెదిరింపులకు పాలు పడుతున్నాడని ఆరోపణలు
మా ఇష్టం వచ్చినప్పుడు మీ బాక్సులను రిప్లైస్ చేస్తాను అంటూ దురుసు సమాధానాలు...
ఫోన్ పే బాక్స్ గోల తట్టుకోలేక పేటీఎం, భారత్ పే బాక్సులకు మారుతున్న వినియోగదారులు

## టీటీడీ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా అశ్వ ప్రదర్శన

తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 15



తిరుపతి, 2025 ఆగస్టు 15 తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో శుక్రవారం జరిగిన భారత స్వాతంత్ర్య వేడుకల్లో టీటీడీ కళాశాలల ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులు అశ్వాలతో ప్రదర్శించిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

లెఫ్టినెంట్ కల్నాల్ శ్రీ అనుప్ ఆధ్వర్యంలో గుడ్ లక్, రోమన్ ఫ్లేమ్, గగన్, ఫైటర్, రాణి ఝూన్సీ, బ్లోరి అనే పేర్లు గల అశ్వాలతో ఎన్‌సిసి క్యాడెట్లు పలు విన్యాసాలు చేశారు. మొదటగా జాతీయ జెండా, ఎన్‌సిసి జెండా, టిటిడి జెండాలను ప్రదర్శించారు. అదేవిధంగా, టెంట్ పెగ్గింగ్, షో జంపింగ్ తదితర విన్యాసాలు చేశారు. క్యాడెట్లు అశ్వాలపై పరేడ్ మైదానంలో చుట్టూ తిరుగుతూ చేసిన ఈ విన్యాసాలు అలరించాయి.

ప్రత్యేక ఆకర్షణగా టిటిడి జాగిలాల ప్రదర్శన :

టీటీడీ నిఘా మరియు భద్రత విభాగం ఆధ్వర్యంలో జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి శ్రీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విరాట్, రాణి, షైని, ఇందు, వర్ష, బ్యూటీ అనే జాగిలాలు పాల్గొన్నాయి.

ఇందులో జాగిలం బొకే అందించడం, గ్రూప్ డ్రిల్, పేలుడు పదార్థాలను, మాదకద్రవ్యాలను గుర్తించడం, సైలెంట్ డ్రిల్, ఫైర్ జంప్, వస్తువులను జాగ్రత్తగా కాపాడడం, పారిపోతున్న సంఘ విద్రోహులను గుర్తించి నిలువరించడం తదితర ప్రదర్శనలను జాగిలాలు ఇచ్చాయి.

అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు

అగ్నిమాపక సిబ్బంది తమ విన్యాసాలతో అగ్ని ప్రమాదాలపై అవగాహన, ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా అప్రమత్తంగా ఉండాలి, తదితర అంశాలను వివరించారు.

ఇందులో సాలిడ్, లిక్విడ్, గ్యాస్ నుండి వచ్చే ఫైర్‌ను ఎలా అదుపు చేయాలి, ఇంటిలో వంట చేస్తున్నప్పుడు సిలిండర్‌పై మంటలు వ్యాపిస్తే ఎలా అదుపు చేయాలి తదితర అంశాలను తమ విన్యాసాలతో అవగాహణ కల్పించారు.

టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయడమైనది.

## ఆలయ ఈవో వీర్రాజు చౌదరికు జిల్లా ఉత్తమ సేవ అవార్డు

ఆలమూరు: భారత 79వ స్వాతంత్రదినోత్సవవేడుకలలో భాగంగా జిల్లా నుంచి ఉత్తమ సేవ అవార్డు మండలం లోని చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారిదేవస్థానం ఆలయ కార్యనిర్వహణఅధికారిగావిధులు నిర్వహిస్తున్న ఉండవల్లి వీర్రాజు చౌదరికి దక్కింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా శుక్రవారం ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

